ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :190 మంగళవారం మే 5 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ఒమన్‌లో నిర్బంధంలో చిక్కుకున్న ఏపీ మహిళకు ఊరట

**-స్వదేశానికి రాకకు మార్గం సుగమం**
**-వీడియో సందేశంతో సహాయం కోరిన షెహనాజ్**
**-ప్రభుత్వ జోక్యంతో విడుదల, మే 7న స్వగ్రామానికి చేరిక**
**-ఏపీఎన్‌ఆర్‌టీఎస్, రాయబార కార్యాలయ సమన్వయంతో పరిష్కారం**



అమరావతి, మే 04 (మనప్రజాప్రతినిధి): ఉపాధి కోసం ఒమన్ వెళ్లి అక్కడ యజమాని వేధింపులకు గురై నిర్బంధంలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. అన్నమయ్య జిల్లా వాయల్పాడుకు చెందిన షెహనాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు పూర్తయ్యాయి. ఆమె ఈ నెల 7న స్వగ్రామానికి చేరుకోనున్నారు. గత నవంబర్‌లో ఉపాధి కోసం మస్కట్‌కు వెళ్లిన షెహనాజ్, పని నచ్చక తిరిగి రావాలనుకున్నప్పటికీ యజమాని అనుమతించకుండా నిర్బంధించి, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఆమె సోషల్ మీడియాలో పంపిన వీడియోలో “తిండి, నీళు ఇవ్వడం లేదు.. ప్రాణాలకు ప్రమాదం ఉంది” అంటూ సహాయం కోరడం కలకలం రేపింది. ఈ వీడియోను గమనించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, ఆమెను తిరిగి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆయన కార్యాలయం వెంటనే రంగంలోకి దిగి, షెహనాజ్ కుటుంబ సభ్యులతో పాటు ఒమన్‌లోని ఏజెంట్‌తో సంప్రదింపులు జరిపింది.ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ, భారత విదేశాంగ శాఖ, మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం కలిసి సమన్వయంతో పనిచేశాయి. షెహనాజ్ భర్త అబూబకర్ ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం వేగంగా స్పందించింది. మొదట ఏజెంట్ ఖర్చుల పేరుతో రూ.2 లక్షలు డిమాండ్ చేసినప్పటికీ, స్థానిక పోలీసుల జోక్యంతో జరిగిన చర్చల తర్వాత ఏజెంట్ తన ఖర్చులతోనే షెహనాజ్‌ను తిరిగి పంపేందుకు అంగీకరించారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందిస్తూ వలస కార్మికుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. షెహనాజ్‌ను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కృషి చేసిన అధికారులను ఆయన అభినందించారు. ఈ ఘటన వలస కార్మికుల సమస్యలపై ప్రభుత్వ స్పందనను ప్రతిబింబించగా, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది ఆశాజనకంగా మారింది.

## గాయపడిన సిబ్బందిని పరామర్శించిన కేటీఆర్



**-పట్టపగలు నగరంలో దుండగుల కాల్పులు**
**-ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన కేటీఆర్**
**-భద్రతా లోపాలపై ఆందోళన వ్యక్తం**

కరీంనగర్, మే 04 (మనప్రజాప్రతినిధి): కరీంనగర్ పట్టణంలో పట్టపగలు జ్యువెలరీ షాపులో జరిగిన కాల్పుల ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో గాయపడిన సిబ్బందిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కేటీఆర్, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి అవసరమైన సహాయం అందించేందుకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ భేటీలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ టి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.పట్టణంలో మధ్యాహ్నం సమయంలోనే కాల్పులు జరగడం భద్రతా లోపాలను సూచిస్తోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరగా పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నగరంలో భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు




**-మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆదేశాలు**
**-ఆరు జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**
**-డోర్ టు డోర్ సర్వే ద్వారా ఓటర్ల వివరాల సేకరణ**
**-పెండింగ్ దరఖాస్తుల త్వరిత పరిష్కారంపై దృష్టి**

హైదరాబాద్, మే 04 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో రాబోయే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి ఎన్నికల శాఖ కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి ఆరు జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన 28 అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో సమావేశమై ఓటర్ల మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా 50 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రాబోయే ప్రత్యేక సవరణ కార్యక్రమానికి పూర్తిస్థాయి సన్నద్ధత అవసరమని పేర్కొంటూ, 2025 ఓటర్ల జాబితాను 2002 జాబితాతో పోల్చి ప్రతి అర్హుడైన ఓటరును గుర్తించాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.బూత్ లెవల్ ఏజెంట్లు, నివాస సంఘాల సహకారాన్ని వినియోగించుకోవాలని, సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మరణించిన, మారిన, డూప్లికేట్ ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఫారం 6, 6ఏ, 7, 8లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.




రోజువారీ లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ఎన్నికల అధికారి, సాంకేతిక విభాగ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కోసం సమగ్ర చర్యలు తీసుకోవాలని ఎన్నికల శాఖ నిర్ణయించింది.

## మోదీ సభ విజయానికి మల్కాజిగిరి నుంచి భారీ సమీకరణ



**-ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు**
**-కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం**
**-లక్ష మందితో సభను విజయవంతం చేయాలని పిలుపు**
**-తెలంగాణలో బీజేపీ బలోపేతమే లక్ష్యం**

మేడ్చల్ మల్కాజిగిరి, మే 04 (మనప్రజాప్రతినిధి): మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రధానమంత్రి సభను విజయవంతం చేయడానికి మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ శక్తి సమీకరణ ప్రారంభమైంది. ఈ క్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ కొంపల్లిలో నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్తో కలిసి కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. పెద్ద ఎత్తున ప్రజలను సభకు తీసుకురావాలని నాయకులు పిలుపునిచ్చారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకి ప్రజలు మెజారిటీ ఇచ్చి గెలిపించిన విషయాన్ని ఈటల రాజేందర్ గుర్తు చేశారు. అదే ఉత్సాహంతో మళ్లీ ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు తెలపాలని కోరారు.తెలంగాణలో బీజేపీ గెలుపు సాధించాల్సిన అవసరం ఉందని, ఆ స్ఫూర్తిని నింపేందుకే మోదీ తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. మల్కాజిగిరి నుంచే గత ఎన్నికల ప్రచారం ప్రారంభమైనట్లు గుర్తుచేసి, ఈసారి కూడా భారీ స్పందన చూపించాలని కార్యకర్తలకు సూచిం చారు. మల్కాజిగిరి నుంచి లక్ష మందిని సభకు తీసుకువస్తామని తాను మాట ఇచ్చానని, అందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభ మోదీకి కూడా స్ఫూర్తిని, భరోసాను ఇవ్వాలని అన్నారు.



తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడం లక్ష్యమని, పార్టీ బలంగా ఉంటే డబ్బు అవసరం లేదని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మోదీ నిరంతరం పనిచేస్తున్న నాయకుడని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా. ఎస్ మల్లారెడ్డి, జిల్లా ఇంచార్జి ఎస్ మహేంద్ర, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా మోర్చా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. సభ విజయవంతం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.

## డంపింగ్ యార్డు తరలింపుపై వినతులు సీఎం వద్ద విజ్ఞప్తి



**-యాంటీ డంపింగ్ యార్డ్ జేఏసీ ప్రతినిధుల భేటీ**
**-పర్యావరణ సమస్యలపై స్థానికుల ఆందోళన**
**-సమస్య పరిష్కారంపై ప్రభుత్వం స్పందనకు ఎదురుచూపులు**

హైదరాబాద్, మే 04 (మనప్రజాప్రతినిధి): జవహర్‌నగర్ ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డు కారణంగా ఏర్పడుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ యాంటీ డంపింగ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను కలిసి వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి తరలించాలని వారు స్పష్టంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు జవహర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. డంపింగ్ యార్డు కారణంగా వాయు కాలుష్యం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని వివరించారు.ఈ భేటీలో లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జేఏసీ చైర్మన్ డాక్టర్ బి. శంకర్ నారాయణ, స్థానిక నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమస్య తీవ్రతను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలని వారు కోరారు. ప్రత్యామ్నాయ ప్రదేశంలో ఆధునిక సదుపాయాలతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారనుంది. స్థానిక ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందా అన్న దానిపై ఆసక్తి నెలకొంది. ప్రభుత్వ స్పందనపై జవహర్‌నగర్ ప్రాంత ప్రజలు ఆశాభావంతో ఉన్నారు



# భారత్‌జమైకా స్నేహానికి కొత్త గుర్తు

**-సబీనా పార్క్‌లో ఎలక్ట్రానిక్ స్కోర్‌బోర్డ్ ప్రారంభం**
**-రెండు దేశాల మధ్య క్రీడా బంధానికి ప్రతీక**
**-ప్రధాని ఆండ్రూ హోల్నెస్ సమక్షంలో ఆవిష్కరణ**
**-భారత్‌జమైకా స్నేహాన్ని బలపరిచే అడుగు**



కింగ్‌స్టన్, మే 04 (మనప్రజాప్రతినిధి): భారత్‌జమైకా స్నేహ సంబంధాలకు మరో ప్రతీకగా నిలిచే కార్యక్రమం జమైకాలో జరిగింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జమైకా ప్రధాన మంత్రి ఆండ్రూ హోల్నెస్తో కలిసి సబీనా పార్క్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ స్కోర్‌బోర్డ్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ స్కోర్‌బోర్డ్‌ను భారత్ ప్రభుత్వం జమైకాకు బహుమతిగా అందించింది. క్రికెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సబీనా పార్క్‌లో ఈ సౌకర్యం ఏర్పాటు చేయడం రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ భారత్‌జమైకా సంబంధాలు పరస్పర గౌరవం, స్నేహంతో నిండివున్నాయని అన్నారు. ఈ స్కోర్‌బోర్డ్ భవిష్యత్తులో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లకు సాక్ష్యంగా నిలుస్తుందని, అందులో భారత్‌జమైకా స్నేహం కూడా ఒకటి అవుతుందని అభిప్రాయపడ్డారు.క్రికెట్ ప్రపంచంలో జమైకాకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమం క్రీడల ద్వారా దేశాల మధ్య అనుబంధాన్ని పెంచుతుందని తెలిపారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రముఖ క్రికెటర్ క్రిస్ గేల్ హాజరు కాలేకపోవడం మిస్ అయిన అంశంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో భారత్‌జమైకా సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. క్రీడలు, సాంస్కృతిక మార్పిడి ద్వారా రెండు దేశాల మధ్య అనుబంధం మరింత పటిష్టం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# జగిత్యాలలో రైతుల రాస్తారోకో

**-ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఆందోళన**
**-పూడూర్ చౌరస్తాలో రైతుల ధర్నా**
**-బస్తాకు 7 కిలోల కటింగ్ ఆపాలని డిమాండ్**
**-హైవేపై కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్**



జగిత్యాల, మే 04 (మనప్రజాప్రతినిధి): ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం, కటింగ్ సమస్యలపై జగిత్యాల జిల్లాలో రైతులు రాస్తారోకోకు దిగారు. కొడిమ్యాల మండలం పూడూర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి వరిధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో కరీంనగం జగిత్యాల జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు నినాదాలు చేశారు. బస్తాకు ఏడు కిలోల కటింగ్ విధానం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కటింగ్‌ను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. పంటను సరైన ధరకు కొనుగోలు చేయకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.రైతుల ఆందోళనకు మద్దతుగా జీవన్ రెడ్డి, సుంకె రవి శంకర్ పాల్గొన్నారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడంతో పాటు కటింగ్ సమస్యను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తం కాకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పాఠశాల బస్సు దుర్వినియోగం

**-పెళ్లిళ్లకు కిరాయికి నడిపినట్లు ఆరోపణలు**
**-విద్యార్థుల రవాణా వాహనం వినియోగంపై వివాదం**
**-ఇబ్రహీంపట్నం వద్ద బస్సును పట్టుకున్న స్థానికులు**
**-వివరణకు ప్రిన్సిపల్ నిరాకరణ**



రంగారెడ్డి, మే 04 (మనప్రజాప్రతినిధి): విద్యార్థుల రవాణా కోసం వినియోగించాల్సిన పాఠశాల బస్సును ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు రంగారెడ్డి జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. మంచాల మండలం ఆరుట్లకు చెందిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ బస్సు పెళ్లిళ్లు, శుభకార్యాలకు కిరాయికి నడుపుతున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో స్థానికులు ఆ బస్సును అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. విద్యార్థుల కోసం కేటాయించిన వాహనాన్ని ఇతర కార్యక్రమాలకు వినియోగించడం సరైంది కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీసింది. పాఠశాల బస్సుల వినియోగంపై స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భద్రత, రవాణా సౌకర్యాలపై ప్రభావం పడే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారుల దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై వివరణ కోరగా పాఠశాల ప్రిన్సిపల్ స్పందించేందుకు నిరాకరించినట్లు సమాచారం. దీంతో అనుమానాలు మరింత పెరిగాయి. బస్సు వినియోగంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. పాఠశాల యాజమాన్యం నుంచి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మొక్కజొన్న పంట దహనం... రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్

**-ఆదిలాబాద్‌లో 100 ఎకరాలకు పైగా పంట నష్టం**
**-బాధిత రైతులతో ఫోన్‌లో మాట్లాడిన కవిత**
**-తక్షణ సాయం, నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి**



ఆదిలాబాద్, మే 04 (మనప్రజాప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లాలో మొక్కజొన్న పంట దహనం కావడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఈ ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో జరిగిన ఈ ఘటనలో వంద ఎకరాలకు పైగా పంట దగ్ధమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత హైదరాబాద్ నుంచే బాధిత రైతులతో ఫోన్‌లో మాట్లాడి వారిని ఓదార్చారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, పార్టీ నాయకులు బానోత్ మౌనికతో కలిసి రైతుల పరిస్థితిని తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేలా ఒత్తిడి తీసుకువస్తామని కవిత హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులకు సహాయం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంట పూర్తిగా దహనం కావడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంట నష్టం అంచనా వేసి తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ ఘటనపై ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రైతుల సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సాంకేతిక ఆధిపత్యమే భవిష్యత్ యుద్ధాలకు

**-రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు**
**-టెక్నాలజీకి వేగంగా అలవాటు పడిన దేశానికే పైచేయి**
**-రక్షణ పరిశోధనలకు ప్రభుత్వ ప్రాధాన్యం**
**-రికార్డు స్థాయికి చేరిన రక్షణ ఉత్పత్తి, ఎగుమతులు**



న్యూఢిల్లీ, మే 04 (మనప్రజాప్రతినిధి): సాంకేతికత ఆధారిత ప్రపంచంలో భవిష్యత్ యుద్ధాలకు సిద్ధంగా ఉండాలంటే పరిశోధన, వినూత్నత కీలకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. నార్త్ టెక్ సింపోజియంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి వేగంగా అనుగుణంగా మారిన దేశానికే భవిష్యత్ యుద్ధాల్లో నిర్ణయాత్మక ఆధిక్యం లభిస్తుందని అన్నారు. రక్షణ పరిశోధనలను ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇప్పటివరకు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ద్వారా 2,200కుపైగా సాంకేతికతలను పరిశ్రమలకు బదిలీ చేసినట్లు తెలిపారు. దీని ద్వారా దేశీయ పరిశ్రమలకు ఊతం లభించిందని చెప్పారు. డైరెక్టెడ్ ఎనర్జీ, హైపర్సోనిక్ ఆయుధాలు, అండర్‌వాటర్, స్పేస్ టెక్నాలజీ, క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆయన సూచించారు. భవిష్యత్ యుద్ధాలు ఈ రంగాలపైనే ఆధారపడతాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ఉదాహరణగా తీసుకుని, భారతదేశం యుద్ధ విధానాల్లో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకుని సాంకేతికతను ధైర్యంగా వినియోగిస్తున్నదని ఆయన అన్నారు.రక్షణ ఉత్పత్తి రంగంలో దేశం రికార్డు స్థాయిని నమోదు చేసిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.54 లక్షల కోట్ల ఉత్పత్తి సాధించగా, రక్షణ ఎగుమతులు రూ.38,424 కోట్లకు చేరినట్లు తెలిపారు. ఈ వృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ భద్రతను బలోపేతం చేయడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో నిరంతర పెట్టుబడులు అవసరమని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.



# ఎండాకాల వేడిలోనూ వికసించే ప్రకృతి సౌందర్యం

## చెట్టు పూల రంగుల రాగం



(మన ప్రజా ప్రతినిధి మే 04):సిద్దిపేట జిల్లా పల్లె మండల కేంద్రాల్లో ఎండాకాలం అంటే కేవలం వేడి కాదుడ ప్రకృతి తన అందాన్ని చెట్టు పూల రూపంలో విరజిమ్మే అద్భుత సమయం. మండుతున్న ఎండలో కూడా పల్లెలోని చెట్లు రంగురంగుల పూలతో అలరారుతూ, గ్రామీణ జీవనానికి ప్రత్యేక శోభను తీసుకువస్తాయి.గ్రామ వీధుల పక్కన నిలిచిన చెట్లు ఎర్రగా మెరిసే గుల్మోహర్ పూలతో, పసుపు రంగు తాబేబియా పూలతో ప్రకృతిని పండుగలా మార్చేస్తాయి. చెరువు కట్టల దగ్గర, పంట పొలాల అంచుల్లో వికసించే ఈ పూలు గ్రామానికి ఒక సహజ అలంకరణగా నిలుస్తాయి. వేడి గాలిలోనూ పూల సువాసన తేలికగా వ్యాపించి, మనసుకు చల్లదనాన్ని ఇస్తుంది.ఉదయం వేళల్లో ఈ పూల చెట్ల మధ్య నడిస్తే పక్షుల కిలకిలారావాలు, మెల్లగా ఊగే కొమ్మలు, నేలపై రాలిన పూల పరుపుఇవన్నీ కలసి ఒక అద్భుత దృశ్యాన్ని సృష్టిస్తాయి. గ్రామీణ జీవన సరళిలో ఈ ప్రకృతి అందం ఒక ప్రశాంతతను నింపుతుంది.ఎండాకాలంలో కూడా ఇలా వికసించే చెట్టు పూలు మనకు ఒక గొప్ప సందేశం ఇస్తాయిప్రతికూల పరిస్థితుల్లోనూ అందాన్ని, ఆశను కోల్పోవద్దని. సిద్దిపేట జిల్లా పల్లెల్లో కనిపించే ఈ సహజ సౌందర్యం మన సంపద. దీనిని కాపాడటం, చెట్లను పెంచటం మనందరి బాధ్యత.

# విద్యార్థులకు సన్మానం చేసిన సర్పంచ్



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలంలోని పోతిరెడ్డి పల్లి – పెద్దరాజుపేట హైస్కూల్ లో పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు సన్మానం చేసిన పోతిరెడ్డి పల్లె సర్పంచ్ మేడబోయిన కుమార్.మొదటి ర్యాంక్ 514 మార్కులు సాధించిన లింగంపల్లి జ్యోతి కి చిరు సత్కారంగా శాలువాతో సన్మానించి మూడు వేల పదహారు రూపాయలు,అలాగే రెండవ స్థానం 513 మార్కులు సాధించిన నూనె నిఖిత కి రెండు వేల పదహారు రూపాయలు అందివ్వడం జరిగినది.ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని గవర్నమెంట్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు సంతోషంగా ఉన్నదని అన్నారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను స్కూలు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.అలాగే గ్రామస్తులు అందరూ తమ పిల్లల్ని మన గ్రామంలో ఉన్న గవర్నమెంట్ స్కూల్లో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరూ తమ పై చదువులలో కూడా విజయం సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్



మనప్రజాప్రతినిధి// చేగుంట,మే 04:చేగుంట మండలం చందాయిపేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పెద్ద చెరువు పూడికతీత పనులను సోమవారం సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గ్రామంలోని పెద్ద చెరువులో గత రెండు వారాలుగా పూడికతీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.ఈ పనుల్లో సుమారు 90 మంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు . పని ప్రదేశానికి చేరుకున్న సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా కూలీల హాజరు పట్టీ, మస్టర్ రోల్‌ను స్వయంగా పరిశీలించారు. కూలీలతో మమేకమై వారి సమస్యలు, కూలీ డబ్బుల చెల్లింపుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, భూగర్భ జలాలు పెరగడానికి చెరువుల పూడికతీత చాలా ముఖ్యమని, కూలీలు ఎండను లెక్కచేయకుండా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. పనిలో నాణ్యత పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరికీ సకాలంలో కూలీ డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి మెజర్మెంట్ చేయించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నగేష్ గుప్తా,వెంట ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ , మేట్ లు , మల్లేష్ యాదవ్, ఆక్బార్,అవుబోతు శ్రీనివాస్, అవుబోతు మల్లేష్,కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై అవగాహన కల్పించిన ఏఈఓ భువనేశ్వరి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 4:రైతులు అధిక పంట దిగుబడులుసాధించేందుకు భూసార పరీక్షలు చేసుకొని విత్తనాలు వేసుకోవాలని రైతులకు చందాయిపేట్ క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో రైతు వారోత్సవాల భాగంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ,ప్రతి ఏడాది రైతులు తమకున్న భూమిలో మట్టి పరీక్షలు చేసుకొని పంటలు వేసుకోవాలని, ఏ పంట సాగు చేస్తే,అధిక దిగుబడి వస్తుందో రైతులకు అవగాహన కల్పించారు . పంటలకు సరైన మోతాదులో ఎరువులు వేసేందుకు, భూసార ఫలితాలు మేలు చేస్తాయని ఆమె అన్నారు,పంటలు సాగు చేసేందుకు రైతులు సేంద్రీయ ఎరువులు వేయాలని పొలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు . మట్టి నమునా తీసే సమయంలో వి ఆకారం లో 15– 20 సెంటీమీటర్ల లోతు వరకు పారతో గుంత తీసి, పై పొర నుంచి కింది వరకు ఒకే పక్కగా మట్టిని స్వీకరించాలని , అలా తీసిన మొత్తం శ్యాంపిళ్లను కలిపినా వెలుగు, భాగాలుగా విభజించి,వాటిని ల్యాబ్ కు పంపాలని ఏఈవో భువనేశ్వరి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా, కసన్ పల్లి సర్పంచ్ , బిక్య నాయక్, ఉపసర్పంచ్ పబ్బ నాగేష్ గుప్త, మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మెహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, రైతులు ఆనందాస్ ఆంజనేయులు, బాస రాజు, సాయిబాబా, రమేష్, శోభన్, రామగౌడ్, అవుబోతు మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం, మర్మాముల గ్రామంలో జరుగుతున్నటువంటి ఈజిఎస్ వీబీజీ రాంజీ పనులను పరిశీలించిన మర్మాముల గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్,మరియు డిఆర్పి ఆఫీసర్.బి.రాజు పనులలో పని వేతనం మరియు పని ప్రదేశంలో గల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగింది.వేసవి కాలంలో ఉపాధి హామీ పనులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా తెలియపరచడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎఫ్.ఏ.స్వామి మరియు ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీరన్నపేట గ్రామ సర్పంచ్ శైలజ శివ శంకర్ సొంత ఖర్చులతో సోలార్ కెమెరాల ఏర్పాటు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలం,వీరన్నపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ శైలజ శివశంకర్,తమ స్వంత ఖర్చులతో సుమారు ఇరవై వేల విలువైన సోలార్ కెమెరాలను అందించారు.గ్రామ భద్రత మరియు అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక ముందడుగుగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ఇతర దాతలు కూడా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయం అందించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# లాల్ లక్ష్మీపురంలో...

## ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మూడో వార్డు నెంబర్ పెద్దదనమ్మ

–గాలి దుమారానికి ఇండ్లు రేకులు కొట్టకపోయాయి



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురంలో మూడో వార్డు లో ఇంటి ఇంటికి పోయి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మూడో వార్డు నెంబర్ పెద్దదనమ్మ ప్రజలు వారితో మాట్లాడం జరిగింది మేము గత కొన్ని సంవత్సరాల నుండి గుడిసెలలో నివసిస్తున్నాము మాకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి మా గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మేము ఈ గుడిసెలలో రాత్రి అయితే పాములు తేలు ఏం కరుస్తాయో భయం భయం గా బతుకుతున్నాం మాకు తక్షణమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా రెండు సంవత్సరాలకు పైగా అవుతుంది ఇప్పటివరకు మా లాల్ లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం తో ప్రజలలో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతున్నది మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఇలాకలో కూడా ఇల్లు రాకపోవడంపై అధిక మెజార్టీ ఇచ్చిన స్థానం కూడా లాల్ లక్ష్మీపురం అని అన్నారు మంత్రిగారు మా సమస్యలు పట్టించుకోండి ..

# రైతు కష్టం ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా..?



**-కేంద్రాలు ఓపెన్ చేశామంటూ ప్రచారం**
**కానీ కొనుగోలు మాత్రం ఎక్కడ**
**-రైతు ఎండలో నిలబడిడవ్యాపారి నీడలో లాభాలుడఇదేనా పాలన?**
**-ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమా? అమలు ఎక్కడ?**
**-ఇరవై ఐదు క్వింటాళ్ల పరిమితి ఎందుకు? రైతును నష్టపెట్టేందుకేనా ఈ నిర్ణయం?**
**-బర్దాన్ లేదుషెడ్లు లేవుడరైతుకు కనీస సదుపాయాలు కూడా లేవు**
**-ప్రభుత్వ కొనుగోలు లేక ప్రైవేట్ దందా పెరుగుతోంది.**
**-ఏనుమాముల మార్కెట్‌లో జరుగుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జనగామ ఎమ్మెల్యే పల్లా**

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,జనగామ:జనగామ నియోజకవర్గం. ఏనుమాముల మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యం పై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇరవై ఐదు రోజులు గడిచినా ధాన్యం ఎత్తివేత జరగకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.ఎండలో ధాన్యం కుప్పల దగ్గరే కాపలా కాస్తూ రోజులు గడుపుతు న్నారు.ఈ పరిస్థితులపై జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,తీవ్రంగా స్పందించారు.ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.రైతు కష్టం ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రచారం చేస్తున్న ప్పటికీ,వాస్తవంగా కొనుగోళ్లు జరగడం లేదని ఆయన ఆరోపించారు.రైతులు ఎండలో నిలబడి ఇబ్బందులు పడుతుంటే,వ్యాపారులు మాత్రం ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని లాభాలు పొందుతున్నారని విమర్శించారు.ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, మాటలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు.ఇరవై ఐదు క్వింటాళ్ల పరిమితి విధించడం రైతులను నష్టపరిచే నిర్ణయమని అన్నారు.అలాగే మార్కెట్‌లో బర్దాన్, షెడ్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వ కొనుగోళ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రైవేట్ దందా పెరుగుతోందని, రైతులు నష్టపోతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన ధర్నాలో జనగామ ఎమ్మె ల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,రైతుల తరఫున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా మాట్లాడుతూ,వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌ను సందర్శించి పరిస్థితుల ను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రభుత్వం చెబుతున్నట్టు కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయ డం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం చెప్పడం వాస్తవా లకు విరుద్ధమని పేర్కొన్నారు.తాను చేర్యాల మార్కెట్ సందర్శనలో ఇరవై ఐదు రోజులైనా ధాన్యం ఎత్తి వేత జరగకపోవడం, భరదాన్ సరఫరా లేకపోవడం వంటి సమస్యలు గమనించామని వెల్లడించారు ప్రతి కొనుగోలు కేంద్రంలో అరవై నుంచి వంద లారీల వరి ధాన్యం పేరు కు పోయి ఉన్నప్పటికీ ఎత్తివేత జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇరవై నుంచి ఇరవై ఐదు రోజులుగా రైతులు తమ పంట అమ్మకానికి ఎదురు చూస్తూ ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ హామీలపై రైతులు మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.పదిహేను వేల ఆర్థిక సహాయం,ఇరవై నాలుగు గంటల విద్యుత్,రెండు లక్షల రుణ మాఫీ వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.గతంలో కే. చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో పండినంత ధాన్యం కొనుగోలు జరిగేదని పల్లా గుర్తు చేసారు.ప్రస్తుతం ఇరవై ఐదు క్వింటాళ్ల పరిమితి విధించడం రైతులకు అన్యాయ మని అన్నారు.ప్రభుత్వ కొనుగోళ్లు జరగకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.భరదాన్ కొరత,షెడ్ల లేమి, క్వింటా పరిమితి వంటి సమస్యలు రైతుల ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు.రైతుబంధు, రైతుభీమా,పంట నష్టం పరిహారం వంటి పథకాలు సక్రమంగా అమలు కావడం లేదు.గతంలో ఎకరానికి పది వేలు నష్టం పరిహారం ఇచ్చినట్టు గుర్తు చేశారు.మార్క్‌ఫెడ్ మరియు వ్యవసాయ అధికారులను వెంటనే ధాన్యం కొను గోలు ప్రారంభించాలని ఈ సందర్భంగా హేచ్చరిస్తూ డిమాండ్ చేశారు.మార్కెట్‌కు వచ్చిన ప్రతి గింజను కొనడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.ఎండలో రైతులు కష్టపడుతుంటే ప్రైవేట్ వ్యాపారులు నీడలో కొనుగో లు చేయడం అన్యాయమని మండిపడ్డారు.రైతుల సమస్య లపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.వరంగల్ ప్రాంత రైతుల సమస్యలపై త్వరలో కల్వకుంట్ల తారక రామారావు స్పందిస్తారని తెలిపారు. మే ఆరు న భారీ స్థాయిలో నిరసన కార్యక్ర మం చేపడతామని,రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పశు గ్రాసాన్ని కాల్చి పర్యావరణాన్ని పాడుచెయ్యొద్దు

మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 04 మే :ఇల్లంతకుంట మండలంలోని రైతులు వరికోసిన పొలాలను తగులబెట్టవద్దని పశుగ్రాసం కోసం మండల కేంద్రంలో ని గోశాలకు తరలించండని శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.కొందరు రైతులు వరిగడ్డిని తగులబెడుతూ పర్యావరణానికి హాని చేస్తున్నారని అలా చేయకుండా మూగ జీవులయిన గోవులకు ఆహారంగా పంపిస్తే పర్యావరణ పరిరక్షణ తో పాటు గోసంపదను పెంపొందించిన వారమవుతామని తద్వారా గోపీడ, గోమూత్రం తో పంచగవ్యం లాంటిసేంద్రీయ ఎరువుల వాడకం పెరిగి భూసారంతోపాటు,ఆరోగ్యకరమయిన ,విశారహిత ఆహారం పొందే వీలుంటుందని పేర్కొన్నారు. కావున రైతులు సాధ్యమైనంత వరకు వరి గడ్డిని గోశాలకు తరలించాలని కోరారు.సోమవారం రోజున గోశాలకు అనంతారం గ్రామానికి చెందిన జక్కుల స్వామి 30 గడ్డి కట్టలు,వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మీసాలు మీనయ్య 30 కట్టలు,వంతడుపుల గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి 50 కట్టలు,అదే గ్రామానికి చెందిన హాన్మాండ్ల చెలుమా రెడ్డి 32 గద్దికట్టల పశుగ్రాసాన్ని గోశాలకు తీసుకురావడం జరిగినదని ఆ రైతులను ఈ సందర్భంగా అభినందించడం జరిగినది.వీరిని ఆదర్శంగా తీసుకొని రైతులు సేవాభావంతో పశుగ్రాసాన్ని తీసుకురావాలని హరికృష్ణా రెడ్డి కోరారు.హరికృష్ణా రెడ్డి వెంట నారెడ్డి మహేందర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.



# అవధాన విద్యా వికాసానికి మెదకు సీమ పుట్టినిళ్లు




మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్:అవధాన విద్యా వికాసానికి మెదకుసీమ పుట్టినిల్లని విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చెప్పెల హరినాథశర్మ అన్నారు. మర్పడగ క్షేత్రంలో విజయదుర్గామాత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్ళ సరస్వతీరామశర్మ అష్టావధానం నిర్వహించారు. సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కోలాచల పెదమల్లినాథసూరి తొలి శతావధానం నిర్వహించిన మెదకుసీమ ఈనాటి వరకు అవధానులకు నెలవుగా విలసిల్లుతోందని చెప్పారు. అష్టకాల నరసింహరామశర్మ, గుమ్మనగారి లక్ష్మినరసింహాశర్మ, గౌరీభట్ల రామకృష్ణకవి, జి. ఎం. రామశర్మ, బండకాడి అంజయ్య వంటి అవధానులు ఈ ప్రక్రియా వికాసానికి కృషి చేశారన్నారు. ఇదే ప్రాంతం నుండి సరస్వతీరామశర్మ తొలి మహిళా అవధానిగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి సింగీతం నరసింహారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలతో పాటు సాహిత్యపోషణకు మర్పడగ క్షేత్రం ప్రాధాన్యత నిస్తోందన్నారు.పద్యకవిత్వ పరిపుష్టికి అవధానాలు దోహద పడతాయన్నారు. నిషిద్ధాక్షరి పృచ్ఛకులుగా మురళీధరశర్మ, సమస్య పృచ్ఛకూలుగా జనమంచిఫణీంద్ర, దత్తపది విజయకృష్ణ, వర్ణన అంశాన్ని నల్లా అషోక్, ఆశువు రాచర్ల వేణుమాధవ్, అంత్యాక్షరి పన్యాల అంజిరెడ్డి, ఛందోభాషణం సుమారంగాచారి, వ్యవహరించారు. అప్రస్తుత ప్లసంగం పృచ్ఛకులు తాటికొండ శీవకుమార్ ప్రశ్నలకు అవధాని సరస్వతి సమాధానాలు సభలో నవ్వులు పూయించాయి. అనంతరం అవధానిని, పృచ్ఛకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు మర్యాల రవీందర్, వీఠల్, మల్లేశం, రాజేంద్రప్రసాద్ పిల్గొన్నారు

# రైతు వారోత్సవాలను ప్రారంభించిన రైతు కమిషన్ వైస్ చైర్మన్




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా రైతు వారోత్సవాలను సోమవారం రోజు దుద్దెడ రైతు వేదికలో ప్రారంభించారు.దానిలో వారు మాట్లాడుతూ రైతులు సహజ వ్యవసాయం వైపు మరలాలని, మార్కెట్ ఆధారిత పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం తోరణాల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం మరియు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించబడిన వరి రకాలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని మరియు జీలుగ జనుము విత్తనాలు రైతులకు సకాలంలో అందజేస్తామని తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి సువర్ణ మాట్లాడుతూ రైతులు క్రాప్ డైవర్సిఫికేషన్ చేసుకోవాలని ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యమిస్తుందని ఆయిల్ ఫాం సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులకి భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేశారు.రైతులు పొలంలో మట్టి పరీక్షల కోసం మట్టి నమూనాలను ఎలా సేకరించాలో రైతులకు డిమానిస్ట్రేషన్ ద్వారా చూపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ,వివిధ గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, IFFCO డిస్టిక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారి,ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# కేరళం రాష్ట్రం లో కాంగ్రెస్ విజయంపై జనగామ డీసీసీ కార్యాలయంలో ఘన సంబరాలు

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కేరళం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని జనగామ డీసీసీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా అనుకూల విధానాలను అమలు చేస్తోందని తెలిపారు.కేరళ ప్రజల తీర్పు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణలో కూడా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఇదే సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)లో తాజాగా నియమితులైన నాయకులు అధ్యక్షురాలిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. డిసిసి ఉపాధ్యక్షులుగా కొత్త కరుణాకర్ రెడ్డి, ఉడత రవి యాదవ్, నూకల బాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులుగా జిల్లెల్ల సిద్దారెడ్డి,ఎం.డి. అన్వర్‌కోశాధికారిగా సరభూ మధు,కార్యదర్శులుగా జొన్నగాని కిష్టయ్య, అర్జుల సుధాకర్ రెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, తాటికొండ సంపత్, శాగంటి మణిధర్ లు డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ ని కలిసి తమ నియామకానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక మహేందర్,నిమ్మతి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు బుస్సా అంజయ్య, చింతకింది మల్లేష్, జనగామ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల సతీష్,మోటే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య,గాలి కృష్ణ,కర్రె రాజశేఖర్,బీసీ సెల్ చిల్పూర్ మండల అధ్యక్షుడు కండ్లకోళ్ల బాలరాజు,వెంకటేశ్వరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాజ్ యాదవ్,మహబూబ్, గొట్టె రాజశేఖర్,గోపగోని నరేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

